క్లుప్తంగా

మానసిక వికలాంగులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న విశ్రాంత హెచ్ఎం బాలయల్లారెడ్డి

కడప ఎడ్యుకేషన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బాలయల్లారెడ్డి తన తండ్రి కల్లూరి చిన్న ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి మిత్రులు విశ్రాంత డిప్యూటీ ఈఓ నాగమునిరెడ్డి, జాస్తి మల్లికార్జున కలిసి పాత రిమ్స్‌లోని అల్ షిఫాలో అన్నదానం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వయోజనులకు దగ్గరుండి అన్న వితరణ చేశారు. వసతి గృహ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన

కడప వైఎస్ఆర్ సర్కిల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక హక్కులకు భంగం కలిగించరాదని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ గురువారం నగరంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలన్నారు. పలు అఖిల పక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం పుణ్యకార్యం



రక్తదానం చేస్తున్న యువకులు

వైవీయూ : రక్తదానం చేయడం గొప్ప పుణ్య కార్యక్రమమని స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గురువారం కడప నగరంలోని బృహద బ్లడ్‌బ్యాంకులో ఖూన్ కా రిస్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఖూన్ కా రిస్తా చైర్మన్ ఎం. తారీఖ్ అలీ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో 25 మంది యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మౌలానా ఇద్రిస్, శ్యామ్, సన్నీ, బెనర్జీ, సంతోష్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : మున్సిపల్ కార్మికులకు ఫేస్ రీడింగ్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)ను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ల వాడకం తెలియని మున్సిపల్ కార్మికులు తమ మస్టర్ పడుతుందో లేదోనని భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఫీల్డ్‌లో ఉండే కార్మికులకు ఈ ఫేస్ రీడింగ్ సిస్టం సాధ్యం కాదన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 28న మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా, 30 కలెక్టరేట్ ఎదుట ధర్నా, ఫిబ్రవరి 8న మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిని చేస్తామన్నారు. ఏఐటియూసీ నాయకులు కెసీ బాదుల్లా, సుబ్రమణ్యం, మద్దిలేటి, తారకరామారావు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయమై గురువారం ఐటీఐ సర్కిల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగం ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం రాత పూర్వకంగా హామీలను ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ఈశ్వరయ్య, గోపాలకృష్ణయ్య, సుబ్బారెడ్డి, పాపిరెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

చెన్నూరు : మండలం పరిధి రామనపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం శ్రీ మహాగణపతి సుబ్రమణ్య ధ్వజ సహిత విగ్రహ ప్రతిష్ఠను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలైన పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మురిసిన మువ్వన్నెల జెండా

గణతంత్ర దిన వేడుకకు గుర్తుగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మహనీయుల త్యాగాలకు.. రాజ్యాంగ స్ఫూర్తికి చిహ్నంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో.. పార్టీ ఆఫీసుల్లో.. విద్యా సంస్థల్లో స్వేచ్ఛగా ఎగిరింది. గురువారం నగరంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.



వైవీయూలో ఎగురుతున్న భారీ త్రివర్ణపతాకం



జిల్లా కోర్టు ఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జ్ జిల్లా ప్రధానన్యాయమూర్తి సీఎన్ మూర్తి



ప్రోటోకాల్ ఆఫీసర్ సురేష్‌బాబుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎయిర్ పోర్టు డైరెక్టర్



ఆర్ఎం కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ సురేంద్రకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఈడీ



కడప కేంద్రకారాగారం ఆవరణలో జెండా వందనం చేస్తున్న సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాష్



కడప రిమ్స్ వైద్య కళాశాలలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ



కేఓఆర్ఎంలో ఇండియా ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు



గణతంత్ర దినోత్సవ సందేశాన్నిస్తున్న వైఎస్ఆర్ఏఫ్‌యూ వీసీ ఆచార్య ఫజుల్ రెహమాన్



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి



జెండాను ఎగురవేస్తున్న ఎస్ఈ, డిప్యూటీ మేయర్



కేవీకేలో జెండాను ఎగురవేస్తున్న కోఆర్డినేటర్ వీరయ్య



తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ శివరామిరెడ్డి



గౌస్‌నగర్ సచివాలయంలో జెండా వందనం చేస్తున్న కో-ఆప్షన్ మెంబర్ జహీర్, సచివాలయ సిబ్బంది

వైవీయూ : వైవీయూలోని వేమన క్రీడామైదానంలో వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య జెండా ఎగురవేశారు. అనంతరం విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాస్, వ్యాయామవిద్య విభాగం డైరెక్టర్ డా. కె. రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో పర్యవేక్షక ఇంజినీర్ రత్నాల రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు పాకా సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో... స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో కమలాపురం శాసన సభ్యులు పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దారుస్సలాం ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో... నగరంలోని దారుస్సలాం ఇస్లామిక్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు కాల్‌టెక్స్ హఫీజుల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కడవ వైఎస్ఆర్ సర్కిల్: ఇందిరాభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి చంద్ర, సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌తో పార్టీ శ్రేణులు జాతీయ జెండాను ఎగురవేశారు.

–నగర శివార్లలోని స్విస్ట్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ రాజోలి వీరారెడ్డి, ప్రిన్సిపల్ సి. రాజగోపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జిల్లా ఉప రవాణా శాఖ కార్యాలయంలో డీటీసీ ఇ. మీరా ప్రసాద్, ఎస్ఈబీ స్టేషన్‌లో సిఐ విశ్వనాథరెడ్డి, తూనికల కొలతల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రారెడ్డి, పోస్టల్ కార్యాలయంలో సూపరింటెండ్ గౌస్ ఆజామ్, భూగర్భజలశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ కరీముల్లా భాష ఆధ్వర్యంలో సిబ్బంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. 45వ డివిజన్ సచివాలయంలో డివిజన్ ఇన్‌చార్జ్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గౌస్‌నగరలోని కో-ఆప్షన్ మెంబర్ జహీర్ సచివాలయ సిబ్బంది జెండా వందనంలో పాల్గొన్నారు.

ఏఎఫ్‌యూ : నగరంలోని డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో వైస్ చాన్సలర్ ఆచార్య పి. ఫజుల్ రెహమాన్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్ర నాథ్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కడప స్పోర్ట్స్/వైవీయూ : కడప నగరంలోని డీఎస్ఏ క్రీడామైదానంలో గణతంత్ర వేడుకలకు స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. డీఎస్ఏ చీఫ్ కోచ్ ఎస్.వి.పి. అమృత్‌రాజ్, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో.. కడప నగరం బాలాజీనగర్‌లోని యూత్ హాస్టల్‌లో, కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో, ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి.

కడప అర్బన్: జిల్లా కోర్టు ఆవరణంలో ఇన్‌ఛార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉద్యోగులు, న్యాయవాదులతో కలిసి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

– కడపలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పర్యవేక్షణలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

– కడప కేంద్రకారాగారం ఆవరణంలో సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. జైళ్లశాఖ అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

– కడప నగర శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) కళాశాల, వైద్యశాలల ఆవరణంలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సేవలను అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

కడప ఎడ్యుకేషన్: కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల, బాలవికాస్, సాయిబాబా, పవన్ ఇంగ్లీస్ మీడియ స్కూల్, నాగార్జున మోడల్ స్కూల్, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, వక్కలపేట ఉర్దూ యూపీ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, మను పాలిటెక్నిక్ కళాశాల, రవీంద్రభారతి తదితర పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కడప అగ్రికల్చర్: కడపలోని డీసీసీ బ్యాంకు ఆవరణంలో జాతీయ జెండాను ఎగువరవేసి వందనం సమర్పణ చేశారు. ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేసి నాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కడప మార్కెట్‌యార్డులో మార్కెట్‌యార్డు చైర్ పర్సన్ బంగారు గంగాదేవి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. వైస్ చైర్మెన్ మియా డైరెక్టర్లు పాల్గొన్నారు. నగరంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో డీసీఓ సుభాషిణి జాతీయ జెండాను ఎగురవేసి వందనాలు చేశారు.

కడప కోటిరెడ్డిసర్కిల్: నగరంలో ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. నగరంలో వాణిజ్యపన్నుల శాఖ కార్యాలయంలో జీఎస్టీ కడప డివిజన్ జాయింట్ కమీషనర్ రామ కోటేశ్వరరావు, ప్రజారవాణా శాఖలో ఆర్ఎం కార్యాలయంలో ఈడీ గోపీనాథ్ రెడ్డి, రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ డీఎన్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహశిల్దారు శివరామిరెడ్డి జెండాను ఎగురవేశారు.

ఆర్టీసీ గ్యారేజిలో... నగరంలోని ఆర్టీసీ గ్యారేజీలో డిపో మేనేజర్ ఢిల్లీశ్వరరావు జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కడప ఎయిర్ పోర్టులో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ సుజిత్ కుమార్ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.

కడప ఎడ్యుకేషన్: ఎందరో త్యాగధనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం అని శివశివాని హైస్కూల్ కరస్పాండెంట్ రమణి అన్నారు. స్కూల్లో జాతీయ జెండాను ఎరురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ నాగేంద్రరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, హెడ్‌మాస్టర్ పాల్గొన్నారు.



మను పాలిటెక్నిక్ కళాశాల గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు



ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జెండా వందనం చేస్తున్న డైరెక్టర్ వివేకానందరెడ్డి



బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కరస్పాండెంట్ సుబ్బరాయుడు, డైరెక్టర్ గంగయ్య



శివశివాని స్కూల్లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కరస్పాండెంట్ రమణి, అధ్యాపకులు, విద్యార్థులు

ప్రతిభకు పురస్కారం

స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో ప్రతిభ చూపిన అధికారులకు కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కడప రెవెన్యూ డివిజన్ సిబ్బంది



వినయ్‌కుమార్‌రెడ్డి, సీఐ, దిశ, కడప

సోమేశ్వర్‌నాయక్, ఆర్ఐ, కడప

వీరేష్, ఆర్ఐ, కడప

నాగరాజు, సీఐ, కడప

మేరి సుజాత, డీపీఓ వైద్యురాలు, కడప

అయ్యవారయ్య, పోలీస్ ఫొటోగ్రాఫర్

దిశ టీమ్‌తో ఎస్పీ

ప్రశంసాపత్రాలు అందుకున్న ఎస్ఐలతో కలెక్టర్, ఎస్పీ



రాంప్రకాశ్, డీఎఫ్ఓ, కడప

సుబ్బారావు, ఏడీ, వ్యవసాయశాఖ

ఖాదర్‌బాష, ఏపీడీ, డ్వామా

నరసింహారెడ్డి, ఏడీ, వ్యవసాయశాఖ

రాజేష్, డీఈఈ, మున్సిపల్ కార్పొరేషన్

విజయకుమార్, ఏఓ, కలెక్టరేట్

వెంకటరమణ, కలెక్టరేట్

భారతి, కలెక్టరేట్

భద్రుజమ, కలెక్టరేట్

కార్తీక్, కలెక్టరేట్

శివారెడ్డి, కలెక్టరేట్

జ్ఞానేంద్రప్రసాద్, కలెక్టరేట్

చక్రధర్, కలెక్టరేట్

సాల్మన్‌రాజు, ఆర్ఐ, స్టేట్‌గెస్ట్‌హౌస్

పార్వతి, కలెక్టరేట్

కౌశిక్, కలెక్టరేట్

సైమన్ దినికర్, కలెక్టరేట్

ఈశ్వర్‌కుమార్, కలెక్టరేట్

మునిస్వామి, డ్రైవర్, కలెక్టరేట్

రాఘవేంద్ర, కలెక్టర్ పీఏ

హరి, కలెక్టర్ గన్‌మెన్

శరత్, జేసీ సీసీ

హాసం, సీఐ, కడప

శ్రీధర్‌నాయుడు, సీఐ

నాగభూషణం, సీఐ, కడప

టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : చెన్నూరు మైనార్టీ కాలనీకి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు షేక్ మహబూబ్‌బాషా, షేక్ మహబూబ్, షేక్ సలీంలకు చెందిన 15 కుటుంబాలు గురువారం రాత్రి కడపలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతోందన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఆయన తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల పక్షపాతిగా వారికి మరిన్ని పథకాలను అమలు చేయడమే కాకుండా వారిని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతోందన్నారు. గత టీడీపీ హయాంలో మైనార్టీలకు కనీసం ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. నేడు జగనన్న ప్రభుత్వం వారికి పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి , ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పాల్గొన్నారు.